చంద్రహాస నాటకము.

కంపనీ డ్రామా.





ఇది తెనాలి మునిసిపల్

రంగా - వెంకటరత్నంగారిచే

కో - లక్ష్మణ మొదలియార్ వారి

జీవరక్షామృత ముద్రాక్షరశాలయందు

ముద్రింపించబడినది.

చెన్నపట్టణము.

1912

శ్రీరస్తు.

శ్రీసద్గురుభ్యోనమః.

చంద్రహాసనాటకము,

కంపెని డ్రామా.

ఇది, గుంటూరుజిల్లా ప్రాంత మంగళగిరి

గంజి నాగయ్యగారిచే

రచియింపఁబడినది.

ఇది,

పండితులచే బరిష్కరింపఁబడి.

కో-గోవిందరాజు ముదలారివారి

వలన,

జీవరత్నాకర ముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రచురింపఁబడియె.

చెన్నపట్టణం.

1912

దీని వెల, అణాలు ౦-౪-౦

ప్రకటన.

జగన్మోహినివిలాస డ్రామా.	0	8	0
ధన్వంతరి వైద్యచికిత్సా సారము	0	12	0
ఆంజనేయశాస్త్రి నామావళి	0	4	0
భాగవతం ౪౦౦ బొమ్మలు	1	8	0
పెద్దటీకా అమరం	1	0	0
దేవయాన నాటకం	0	3	0
వశిష్ఠప్రోక్త వైద్యశాస్త్రము	1	8	0
దశమస్కంధము పదము.	0	10	0
నీతిశాస్త్రం ౩ అయసం	0	3	0
యొడ్లరామదాసుచరిత్ర	0	5	0
విరాటపర్వం వచనం	0	12	0
కపోత వాక్యం	0	2	0
బాలనాగమ్మ కథ	0	3	0
బొబ్బిలిరాజుకథ.	0	4	0

పై పుస్తకములు ఇతర సంస్కృతాంధ్ర గ్రంథములు స్కూలు పుస్తకములున్ను విక్రయించబడును. వలయువారలు చెన్నపట్టణం వడమలమేస్త్రీ వీధి డోర్ నెంబరు ౨౦-గల గృహమునందుండు శ్రీ గోవిందరాజు మొదలియారుగారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.

శ్రీ ర స్తు.

ఈనాటకమునందు వచ్చు పాత్రలు.

పు రు షు లు.

రాజు-(సత్యవంతుడు) దేశమునుపాలించువాడు

మంత్రి-దుర్మార్గుడు) అపకారముచేయువాడు (జెప్పువారు

జ్యోతిష్కులు-(జ్యోతిషముచదివినవారు)భూతభవిష్యద్వర్తమానము

సేవకుడు- (బంటు) చెప్పినపనిచేయువాడు

సూనరులు-(దుర్మార్గులు) జీవహింసచేయువారు

చంద్రహాసుడు-(సుందరుడు) సుబుద్ధిగలవాడు

కుళిందుడు-(రాజు) చంద్రహాసునిపెంచినవాడు

మదనుడు-(నీతిమంతుడు) మంత్రికుమారుడు

పురోహితులు-(బ్రాహ్మణులు) పెండ్లిచేయించువారు

పరివారకులు-(కాపులు) రాజ్యమందుండువారు


స్త్రీ లు.

కుళిందునిభార్య-[పతివ్రిత] పెనిమిటియాజ్ఞమీరినది

విషయ-మంత్రికొమార్తె-మిక్కిలియోచనగలది

చంపకమాలి-రాజుకొమార్తె-మిక్కిలి చక్కనిది

కాలికాదేవి-పార్వతి- కోరినవరములిచ్చునది



శ్రీరస్తు.

శ్రీ రామ జయం.

కంపెనీ డ్రామా.

చంద్రహాస నాటకము.

నాంది.

శా॥ శ్రీరామాచరణాంబుజంబులుసదాచింతింపువామానసం।
చేరీతిన్ భువిపామరాదులమదిన్ నెన్నంగదానేర్చునే।
నీరాసారసనాభనీదుపదవిన్ నీనామమేనమ్మితిన్।
జేరందీసియునన్ను బ్రోవుదయతో సీతామణీనాయకా॥

(నాందిముగియగానే) సూత్రధార్ప్రవేశం)

వ॥ ఆహా కాలహరణంబయినను నటి యింతవఱకు రాకయున్నది కారణంబేమో తెలియదు. అయినను కొంతతడవుచూచెదను.

(నటిప్రవేశము.)

వ॥ నాథా యిదుగో వచ్చుచున్నదానను కోపము చేయకుము నాథా వందనముగైకొనుడు.

సూ, వ॥ సఖి దీర్ఘాయుష్మంతురాలవుకమ్ము.
నటి॥వ॥ ఆర్యా యేదైననొక్క వినోదంబగు నాటకమును గావించి పూజ్యులగు నీసభాపతుల కానందంబు గావింపుడు,
సూ॥ వ॥ సఖీ యందుకేగదా నింతప్రయత్నంబు జేయుచున్నవాడ,
నటి॥వ॥ ఆ నాటకమునకు నామంబేమి,

సూ॥ వ॥ చెలి చెంగటరత్నంబుంచుకొని యంగడియెల్ల వెదకనేల చంద్రహాసనాటకము మనదగ్గిరనేయున్నదికదా.

నటి॥ వ॥ అవును ఆనాటకము రచియించినవారి నామంబెంచుక తెలియజేయుము.

సూ॥ వ॥ అటులయిన వక్కాణించెదవినుము.

సీ॥ శ్రీరమ్యముగనరసింహాఖ్యునికరుణచేధాత్రిభారతఋషిగోత్రుడరయు।శోభితాప స్తంభసూత్రపవిత్రుండునంజిగృహనాము డుకనకయాఖ్య । నాతనికలసతియగునాగమాంబిక । గర్భమునందునగలిగెసుతుడు । నరసింహ్వానాముండుమరిసుబ్బంత్మ్యని పరిణయమూడెను ప్రజలుమెచ్చ, తే॥ గీ॥ వినతశేషజనినాసతివిమలగర్భ । శుక్తియందునగల్గెనుమౌక్తికములు । సుతుడుసుదతియనందుభూసురులుమెచ్చ।నాగదాసుమరచియించెనీనాటకమును।

నటి॥ వ॥ (సంతోషముతోజూచి) యింతవట్టుకు మీరునుడివినదెల్లను హృదయాహ్లాదము కలిగించుచున్నదియిది యింకాదీర్ఘకాలంబీసంభాషణతో ప్రొద్దుబుచ్చక నాటకం ప్రారంభించి ప్రజల నిరీక్షణను సఫలపరుచుదాము.

సూత్ర॥ వ॥ (హాసముతో) ఆలాగేపోదమురమ్ము.

(అని వెళ్ళుచున్నారు.)

(రాజు మంత్రి కొలువు.)

రాజు, వ॥ (మంత్రినిజూచి.) ఓమంత్రిపుంగవా మనరాజ్యంబున - చాతుర్వర్ణజనంబులు- స్వకులోచిత ధర్మంబు లనుసరించి వర్తిల్లుచున్నవారలే - వారిప్రాణధనంబులు నిరుపాయంబులే - మరియు రాజులకు చారులు నేత్రముల వంటివారు వారియపచారంబులు స్వనేత్రాపచారంబులగులె - నాపదలకు నెలవులుగాన చారులవలన స్వదేశవిదేశవృత్తాంబుల సమయానుు

కూలంబుగా నెఱంగుచున్నవాడవే ఇదియునుంగాక - ప్రజానురాగంబు - రాజ్యసంపదలకు మూలంబుగాన- మనపాలనంబునం దయ్యదిగలదె- మరియు విశేషంబు లెవ్వియైనగలవేని వక్కాణింపుము.

మంత్రి॥ వ॥ (హర్షముతో,) రాజోత్తమా దుష్టనిగ్రహంబును శిష్టపరిపాలనంబును - యథాన్యాయంబుగ నొనరించు మీపాలనంబున నెవ్వరికెని ననురాగంబు నొడమకుండు బృత్యజనంబులు - తమయాజ్ఞను శిరంబునధరించుచు స్వస్వన్వయుక్తవ్యాపారంబుల విశ్వాసంబున - నెరవేర్చుచున్న వారలుచారపచారంబులు - లేశంబునుంగానంబడవు.

రాజు॥ వ॥ (మంత్రినిబూచి,)మంత్రిశేఖర మనరాజ్యంబునంగల భూసురనికరంబులెల్ల - వేదవేదాంగ శాస్త్రపురాణపారీణధురీణ- విచక్షణ ప్రమోదాయత్తచిత్తులై సుఖంబుగా నున్న వారుగదా.

మంత్రి॥ వ॥ (కౌతుకముతో.) రాజోత్తమా మనరాజ్యంబునంగల భూసురనికరంబులెల్ల- వేదంబులనించుక నేనితడబాటులేక- రాయంచరొతునైనంబంచలపాలుగావింపనెంచియున్నవారలు.

రాజు॥ వ॥ మంత్రిపుంగవా భుజపరాక్రమ సహసధైర్యంబులపరశురామునైనందిక్కరింపజాలు క్షత్రియోత్తములు కదనప్రమోదాయత్తచిత్తులై నొప్పుచున్నవారలుగదా,

మంత్రి॥ వ॥ రాజోత్తమా మనరాజ్యంబునంగల క్షత్రియోత్తములు రణవిజయకౌతుకంబుతో నొప్పియున్నవారలు.

రాజు॥ వ॥ మంత్రివర మనరాజ్యంబునంగల వైశ్యవ్రాతంబులెల్ల- సకలదేశంబులకరిగి వాణిజ్యంబొనరింపుచు ధనంబునార్జింపుచున్న వారుగదా,

మంత్రి॥ వ॥ రాజా మనరాజ్యంబునంగలవైశ్యవ్రాతంబులెల్ల నిఖిలదేశంబులకరిగి వాణిజ్యంబొనర్చుచు ధనంబునార్జించి బొక్కసంబులకెక్కువయై యక్కుభేరునైనంలెక్కగొనక ధిక్కరించుచున్నవారలు.

రాజు॥ వ॥ శబాష్- ఓమంత్రి మనరాజ్యంబునంగల శూద్రజనంబులు తమతమవర్ణాశ్రమాచార ధర్మంబుతప్పక వర్తింపుచున్నవారలే.

మంత్రి॥ వ॥ రాజోత్తమా- మనరాజ్యంబునంగలశూద్రజనంబులు - తమతమవర్ణా శ్రమాచార ధర్మంబులు తప్పక వర్తింపుచున్నవారలు.

రాజు॥వ॥ (మంత్రినిజూచి.) మంత్రివర్య నేఁనుష్ఠానవిధులొనర్చు సమయంబయ్యె యింకనేనేగుచున్నవాడ.

వ॥ (అనిరాజువెల్లుచున్నాఁడు,)

వ॥ యిచ్చటమంత్రివద్ద చంద్రహాసుడుండగా జ్యోతిష్కులువచ్చుట,

మంత్రి॥ వ॥ జ్యోతిష్కులారా వందనంబాచరించెదా.

క॥ వందనమిప్పుడుమీకును।
వందనమొనరింతునిపుడువాసిగమీకుఁ ।
వందమిదిగైగొనుడీ ।
వందనమునుజేయుటకునువాంఛయగల్గెఁ॥

జ్యో॥ వ॥ (హర్షముతో.) ఓంమంత్రిపుంగవా నీవుచాయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధిరస్తుగావరిలుము మరియు.

క॥ వర్ధిల్లుమిలలోనీవును ।
వర్ధిల్లుముహరియుకృపచేవనరుహనేత్రా ।
వర్ధిల్లుమంత్రిపుంగవ ।
వర్ధిల్లుసకలంబుగలిగివాసిగధాత్రిఁ॥

మంత్రి॥ వ॥ (కౌతుకముతో) మీరలిచ్చటికి కరుదెంచినకార్యం బెద్దియో చ
య్యాన నెరిగింపుడు,

జ్యో॥ వ॥ (వినయముతో) స్వకులోచిత ధర్మంబుల నెరవేర్చుటకై నిచ్చటికి
రుదెంచితిమి-నింతియె కాని మరేమియు లేదు,

(అని చిన్నవానిజూచి,)

తే॥ గీ॥ యిచటిబాలుడు నెవ్వడో యిపుడు మాకు।
వీని మోమునుబూడగ విధునిబోలి।
రాజచిన్నెలు గనుపడె తేజముగను।
దాచ నేటికి దెల్పుము దయయుగల్గి॥

వ॥ యీ బాలుండెవడు వీని ముఖకళ జూడ రాజచిహ్నములగుచు చున్నవి,
మంత్రి - చిరునవ్వుతో,

తే॥ గీ॥ యితడు వేడుకతోడ నాయింటికొచ్చి।
బాలకులతోడ గూడియు మేలుగాను।
నాటలాడుచునుండెను వాటముగను।
యిట్టివాడని నే నెరుగ గట్టిగాను॥

వ॥ యితడు నాయింటిచేరువ బాలురనేకులువచ్చి ఆటలాడుచున్నవా
రిలో నొకండు వీడుయిట్టివాడని నే నెరుంగ.

జ్యో- వ॥ (వినయముతో) యీ బాలునియందు రాజలక్షణము లనేకములు
కానంబడుచున్నవి - వీడు వకసమయమునందు యీ దేశపురాజగు
ననుటకు నెంతమాత్రము సందేహము లేదు - నీపరివారమునకును
నీ సోత్తునకును, ఇంక వీడు యధికారియవును వున్నవాస్తవము జె
ప్పితిమి యింక మే మేగుచున్నవారము,

మంత్రి, వ॥ (భయముతో) జ్యోతిష్కులారా వందనం బాచరించెద,
జ్యో॥ వ॥ (హర్షముతో) శుభంశుభం అని జ్యోతిష్కులు చంద్రహాసుడు
డు వెళ్లవలెను,

మంత్రి-వ॥ స్వగతం జ్యోతిశ్శాస్త్ర పండితులు యేవిషయమును నిర్దోషముగా బరిశోధింపక ధైర్యముతో బహిరంగముగా జెప్పువారుకారు - వారుశలవిచ్చినదానియందు - వాస్తవమేదో యుండవలెను-మరియు,

చ॥ చెరుపునురాకముందుగనెజాగ్రతనొందుటమేలుమేలుయీ।
పురముననుండుజ్యోతిషులు బూనికవాక్యముజెప్పకుండవా।
రరిగిరికానినేటులరాదగు హానియునామదెంచునన్।
మరచియునుండగూడదిటుమానుగదీనికినేమిసేయుదున్॥

వ॥ చెరుపు రాకముందు జాగ్రత పడుటయే తెలివిగలవాని లక్షణము-యెట్టికీడును రాకుండునటుల ముందుగనే జాగ్రతపడవలయు,

మంత్రి॥ వ॥ కోపముతో వరసేవకా మన పట్నంబునం గల సూనరులను బిలుచుకరమ్ము,

సేవకుండు బిలువగా సూనరులు ప్రవేశించుట,

సూ॥ ముకుళితకరములునై,

తే॥ గీ॥ మంత్రిశేఖరమీరునుమమ్మునిపుడు।
బిలువనంపినకార్యముబిరను దెల్పు।
వేగజేతుముజూడుడి వేడుకలర।
తడవుజేయుటగూడదు ధన్యచరిత॥

వ॥ మంత్రివర్యా మమ్ముల బిలిపించిన కార్యం బెద్దియో చెయ్యనసెలింగింపుడు,

మంత్రి-సూనరులంజూచి,

ఉ॥ సూనరులారమీరిపుడు సుందరవంతుడటంచు నెంచక।
కానసుమీరు వేగమునకూల్చుడు మీదయలేకవీనినిన్।
కాననమందుమీరుగొనిపోయును నొవ్వగవీనిగోసినా।
మానమునిల్పగావలయునాజ్ఞనులిత్తును మీకుప్రేమతో॥

వ॥ సూనరులారా మద్గృహంబున నాటలాడుచుండు యచ్చాలుని గొం పోయి నెవరును జూడకుండ నీరాత్రి యరణ్యంబున వీనిశిరంబుఖం ద్రుంచి నెద్దియేని యానవాలుగా గొనిరండు నిదియేముమ్మాటి శె లవు పొండు,

సూ, వ॥ [మంత్రినిజూచి] మంచిది నొక్కవేటున గాటులంబెట్టి మ ట్టుపరచి గుట్టుమొల్లడికానీకి బట్టుకొనిపోయెదము యిదుగో నే గుచున్నవారము,

[చంద్రహాసునిజూచి,]

సూ- [కోపముతో] మత్తకోకిల,

ఓరిబాలకనిన్ను మేమునునొక్కవేటుగాటులన్।
జీరి వేగ మెకాయమిప్పుడు చెండెదన్ నీవుజూడుమీ।
సారెసారెకు జెప్పనేటికిచావునీకునుమూడెరా।
సారసాక్షుడుమంగళాచలశౌరినిమదినమ్మరా॥

వ॥ వోరిభ్రష్టా నీచవున్మత్తాగ్రేసర - మదీయప్రభుండగు మంత్రిశేఖరుం డు నిన్ను కాననంబునకుం గొనిపోయి నీశిరంబు దెగటార్చుమని మ మ్ములంబంపె - కార్యసాఫల్యంబు జేయంగోరి నిచ్చటికరుదెంచితి మి - జాగుసేయక వెడలుముచంద్ర - కన్నిటితో యెందులకై నన్ను జంప మిమ్ములంబంపెను వచింపుడు-

సూన॥ వ॥ [రౌద్రముతో] అదియంతయును నీకుం దెల్పమాకుంబనిలేదు - అ యినను మత్ప్రభువునకుం బగతుండ వైతివని వధియింపం బంపిరి,

చంద్ర - శోకముతో,

సీ॥ నేనాపగతుడను నెరుగను నేకల్ల ననాదరించెటినాప్తలెవరు।
నేపసిబాలుడ నెందుకువచ్చితి కాపాడిరక్షించెఘనులులేరే।
నేతలిదండ్రుల నెరుగక యొంటినినీకుతోరక్షించెదక్కులేరె।
నేనపకారంబు నెరుగనుకల్లనైన నన్ను బ్రోచెటినాథుడేడీ॥

తే॥ గీ॥ యేమిశేయుదునీశ్వరుండిట్లుజేసె।
కటకటాయింతకష్టంబుగల్గెనాకు।
కరుణజూచియుఁబ్రోవుడికనికరమున।
నన్నువధియింపమీకనున్యాయమానే॥

వ॥ నేనాపగతుండను నన్నాదరించువారు లేక అచ్చటచ్చట దిరిగి చూచువారెవరైనను మనసుకరంగి పెట్టెడు యన్నంబును భుజియించి నాయీడు బాలురతో గూడి నన్యోన్యముగా నాటలాడుచుంటినే గాని నెన్నండు నొకరి కపకారం బొనర్చిన వాడనుకానే-నన్నేల జంపుటకే నుద్యుక్తుండవయ్యెను,

సూన- రౌద్రముతో మత్తకోకిల,
ఓరినీతులుమానివేయకవాదమేటికినీకురా।
పారిపోవగనీమదెందునభ్రాంతిబుట్టెనుజూడగా।
నేరమేమియునెంచకిప్పుడునిన్నుజంపగబంపెరా।
సారసాక్షుడుమంగళాచలశత్రురిభ్రోచునుప్రేమతో॥

వ॥ వోరినీతులు వకాణించి ఖ్యాతికెక్కదలంచుకొంటివా యేమి- యెట్టులయిన నిన్నుకట్టికొట్టి - ఘట్టిగానీడ్చుకొనిపోయి బరిమార్చెదము చూడుము మాపరాక్రమము - [అని చంద్రహాసుని నీడ్చుకొనిపోయి.]

(చంద్రహాసుడు దీనత్వముతో సూనరులనుజూచి,)

సీ॥ సూనరవరులారాజూడరేనావెతదిక్కును లేనట్టిదీనుడనుచు।
సూనరవరులారజూడరేనాకుందుదానముజేయనిహీనుడనుచు।
సూనరవరులారబూడరేనాభాధచలమునుమానియుశాంతులగుచు॥
సూనరవరులారజూచియుబ్రోవరేయన్నములేనినాపన్నుడనుచు॥

గీ॥ వేయివిధములమిమ్ము నే వేడుకొంటి।
నన్నుబ్రోవరెదయతోననన్నతింతు।
నేరమెంచియుమంత్రియునిట్లుజేసె।
దీనజనుడనునన్నుగావదిక్కుమీరే॥

వ॥ ఓసూనరులార ఆత్మవాః సర్వభూతాని యనున్యాయంబున శరీరంబులు వేరుగాని ఆత్మనొక్కటెననియు పిపీలికాది బ్రహ్మపర్యంతం సర్వభూతంబులు తనవలెనే జూచువాడు బ్రహ్మజ్ఞానియనియు పెద్దలువక్కాణించి యుండిరి గదా నిదియునుంగాక నహింసాపరమోధర్మా యనుశ్రుతి ప్రమాణంబుచొప్పున ప్రాణహింస జేయు నెన్నటికిని కూడునా - నటుల ప్రాణహింసచేయువారుపరలోకవర్జితులై రౌరవాదినరకంబులును జెందగలవారు సర్వభూతదయాళుండగు యాపరమేశ్వరుండు మీయెడ కరుణకలిగి నన్నుగాపాడి రక్షించునని వేడుచున్నవాడ॥

జంఝూటిరాగం - ఆటతాళం.

మంగళాచలాపురా మహితానివాసకా । మంగళాకరగుణా మహాదేవసమ్మితా॥మం॥

అంగజాభస్మాంగా । నమితాసుప్రాసంగా । గంగాజటాజూటా । గౌరీసన్నోభృంగా॥మం॥

ధరమంగళాచలా । ధామానివాసకా । కరుణాతోనాగయ్యకవివరపోషకా॥మం॥

సూన॥ వ॥ (ప్రియముతో) మంచిది మేమునియోగించిన పని నెరవేర్చుటకు మీకిష్టంబు గలుగనిచో-మేమిమ్మెట్లువిడచి పుచ్చవలెనో తెలియకున్నయది అయిననునీజ్ఞానంబును శాంతతయును - బరులంగూడా - వివేకులంజేయుచున్నయవి - నీతోచెలిమి గావించుటకంటె - మాకునొండుకోరికలేదుగాని - నిన్నువధించినట్లునెద్దియైన గురుతు మాప్రభునకుం జూపట్టివలె అని నవయాంగము లుపరిశీలించి మరియు నీపాదంబులు - షష్టాంగుళ సహితంబై యున్నయదిగాన - నందొక్క నంగుష్టంబు గోసుకొని మేమేగెదము.

(అని వ్రేలుగోసుకొనివెళ్లిరి.)

(చంద్రహాసుడుదుఃఖముతో,)

వ॥ హాదైవమా దీనదయాళో నేనేమిచేయువాడను నన్నిపాతకులు గొ

నివచ్చి పెట్టరానియిడుములంబెట్టి దుఃఖాబ్ధిని మునుంగునటులొజేసి పోయిరిగదా - నయ్యోయ్యో ఘోరంబైన నీకీకారణ్యంబునసింహవ్యా శార్దూలభల్లూకాది మృగంబుల ఘీంకారంబులు నాచెవిసోకినంతమాత్రముననే - నాగుండెలు కొట్టుకొనుచున్నవి- నన్నుచేరందీసి భయంబుపాపి రక్షించువారెవ్వరును గానరారైరి - ఆహా నా జన్మమే కష్టజన్మము - నాజన్మమువంటి దిక్కుమాలి జన్మం బీలోకంబునం దెవ్వరికిని గలుగకుండునటుల - కటాక్షింపుమయ్యా శివే శివేపరమేశ్వరా,

ముఖారికాంభోదిరాగం - అటతాళం.

శంకరా నీవునా । సంకట మునుబాప । జింకానీకృపరాదా పంకజలోచనా॥శం॥

క్రూరాత్ముడు మంత్రి । కుటిలామునదలపోసి । నేరామేమియులేక। వీరాలాబంపెను॥శం॥

దిక్కెవ్వరునులేని । దీనజనుడనాని । కక్కసంబుగవారునొక్క వేలునుద్రుంచె॥శ॥

ధరణిలో మంగాళా । గిరిపురవాసక । వరమల్లేశ్వర నామొరవిని బ్రోవరా॥శం॥

(కుళిందుడు ఆరణ్యామందుప్రవేశించుట,)

(కుళిందుడు)వ॥ ఆహా యెవ్వరో నొక బాలుండి యరణ్యంబున రోదనంబొనర్చునటుల గానంబడుచున్నయది - కొంతదడవు యోచించిచూచెదను.

చంద్రా వ॥ (దుఃఖముతో) ఆహాశివెశివేపరమేశ్వరా,

(కుళిందుడుదగ్గిరకుపోయి,)

తే॥గీ॥ జంట నెవ్వరు లేకనువంటరిగను।
వనమునందునబాలుడువసుధమీద।

బడీయుకుంచుచున్నుండెబహాభాధచేత।
వీరితలిదండ్రులెవ్వరో నెరుగజలయా॥

వ॥ వత్సా నీవెవ్వండవు జంటనెవ్వరులేక నొంటరిగా నీఘోరారణ్యం
బున - తాళలేక నేలంబడి దుఃఖించుచున్నవాడవు- నీకేష్టంబొనర్చి
న దుష్టాత్ములెవరు నీతలిదండ్రుల నామంబేమి నెరిగింపుము.

(చంద్రహాసుడుదుఃఖముతో,)

వ॥ అయ్యా నేనొక్క రాజకుమారుండను నాకెవ్వరును దిక్కులేక నొ
క్కండనై నిచ్చటికేచ్చేరుపనుండు పట్టణంబున - నచ్చటచ్చటం కని
కరంబున వారిడుయన్నంబును భుజీయించి నాసరిబాలురతో దిరు
గుచున్న నప్పుర మంత్రిశేఖరుండొకడు - కారణంబేమియు లేకనే
నన్ను ఖండించ సూనతుల కాజ్ఞాపించిరి - వారు నన్నుంగొనివచ్చి
యీనట్టడవిలో చంపనుద్యుక్తులైరి వారితోనే నుడువుహితవాక్యం
బులంవిని నాయందు కరుణగలవారై నాపాదంబు షష్టాంగుళి స
హితంబైయుండుడింగనినం దొక్కనంగుష్టంబు గోసుకొని పోయిరి
నబ్బాధకేనోపజాలక - నేలంబడి ప్రలాపించుచున్నవాడ - నాతలి
దండ్రులెట్టివారో నేనెరుంగ - నాపాటిదైవమే మీరైయుండవచ్చు
రక్షింపుడురక్షింపుడు.

జంగఝూటిరాగం - ఆదితాళం.

కరుణించుమీరాజోత్తమ। మరిమారి వేడితిమరిమారివేడితి । ఘోరహా
నిగోరితి॥క॥

దీనుడనునన్నుబ్రోవనీకను । మానమేలాను । యనుమానమేలాను। తా
ళగజాలను॥క॥

ధరణిలోశ్రీమంగళాచల । హరియుసాక్షిగా । హరియుసాక్షిగా।
మతిబతిమాలితిగా॥క॥

కుళిందుడు(దయతో)

తే॥గీ॥ వినుము బాలుడ నిన్ను నీ విపినమందు।
కష్టమొందించినట్టి యాకఠినుఁ డెవడు।
దెలియ జెప్పుము నాకును తేటగాను।
నినుఁ గొనిపోదు నా వెంట నిపుడు రమ్ము॥

వ॥ మంచిది యా దుష్టాత్ములు నీ కెట్లొనర్చిపోయిరి- అయినను నేమి - నే నిన్ను గొనిపోయి షడ్రసోపయుక్తంబుగా భోజనంబిడి స్వీకారంబు జేసుకొనియెద- మద్గృహంబునను౦దువు- నా వెంట రమ్ము,
(అని లేవనెత్తుకొనిపోయి)

(కుళిందుని భార్య ప్రవేశించును,)

కుళిందుడు॥ వ॥ (భార్యను జూచి) సఖీ యీ బాలుం డరణ్యంబున - పగతులచే కాలివ్రేలు తరుగంబడి నెత్తురు వెల్లువమైపార నేలంబడియుండుటం గని వీనిముఖసుందరంబునుం గాంచి - పేదకు దొరకు పెన్నిధాన చందంబున నిచ్చటికిం గొనివచ్చితి- వీని స్వీకారము జేసుకొనియెదము- వీనివలన నన్ని కార్యములు నెరవేరగలవు-నీయభిప్రాయం బెరిగింపుము,

భార్య, (హర్షముతో)

చ॥ తనయులు లేనివారికిటు తామరసాక్షుఁడు నేడు ప్రీతితో।
తనయుని కాననంబునను దానిటు జూపెను నాకు జూడయా॥
దినమున నీకుమారునకు ద్వీథి జేయుము నీవు ప్రకర్మినో।
మనమువ సంతసించితని మారుని బోలు కుమారు జూచితిన్॥

వ॥ నాథా అపుత్రస్యగతిర్నాస్తి యను శ్రుతి ప్రమాణంబు చొప్పున పుత్రులు లేనివారికి గతులు లేవని పెద్దలు వక్కాణించి యుండిరిగదా మనము పుత్రహీనులమై యున్నందుకు యా భగవంతుడు నేటితో నే బాపి మనకొసంగెను మనపట్టణంబునంగల జ్యోతిష్కుల రావించి వీని నామకరణంబొనర్చెద.॥

కుళిందుడు, వ॥ (కౌతుకముతో,) మంచిది ఒరే శేవకా మనపట్నంబునంగ
ల జ్యోతిష్కులను నిచ్చటికి రావింపుము.

(జ్యోతిష్కులు ప్రవేశించుచున్నారు.)

కుళిందుడు, వ॥ (ప్రీతితో.) జ్యోతిష్కులారా వందనంబాచరించేదా,

జ్యోతి, (కుళిందునిజూచి) శుభం శుభం.

కుళిందుడు, వ॥ (సంతోషముతో) యీయుచితాసనముమీదవసింపుడు- యీ
చిన్నవానికి నామకరణంబొనర్పుడు.

(యిచ్చటజ్యోతిషంబుజూచి నటులు గమనించవలెను)

జ్యోతి, (కులిందునిజూచి,)

తే॥ గీ॥ వీనిముఖకళవర్ణింపవిభునిబోలు।
గానసీతనినామముకలియుగమున।
చంద్రహాసుడునితడని జెప్పవచ్చు।
మీకుదెల్పితిమిప్పుడు మేదినీశా॥

వ॥ యీబాలుడు మిగుల భాగ్యవంతుడగును వీడునవ్వునప్పుడు వీనిముఖ
మున్నది చంద్రుని బోలి యున్నదిగాన వీనికిచంద్రహాసుడను నామ
ముతగియున్నది-యింక మేమేగుచున్నవారము,

కుళిందుడు॥ (కౌతుకముతో) జ్యోతిష్కులారా వందనము గైకొనుడు,

జ్యోతిష్కులు॥ వ॥ (వినయముతో,) రాజోత్తమా నాయురారోగ్య ఐ
శ్వర్యాభివృద్ధిరస్తుగా వర్ధిల్లుము,

జ్యోతిష్కులు వెళ్ళుచున్నారు,

రాజు॥ వ॥ (మంత్రినిజూచి) హో యీ మంత్రిశేఖర మనక్రింది పెక్కండ్రు మాన్యు
లు కప్పములు చెల్లింపక తిరుగబడియుండిరిగదా- మన సైన్యం
బును సైనికులను వెంటబెట్టుకొనిపోయి యీదుష్టులనెల్ల జయిం
చి కానుకలు గైకొనివచ్చునదిదాని నీకు జెల్లునపోమ్ము॥

[illegible]

క॥ భూవర యీసేనన గాని।
కావరమున నున్న రాజగణముల నెల్లన్।
వేవేగమె నే గెల్చియు।
భూవలయమునందు కీర్తి బొందెద నేనున్॥

వ॥ రాజేంద్రా తమ యాజ్ఞ ప్రకారము మన సైన్యంబెల్లను గొనిపోయి యామన్నె దొరలపయిని దండెత్తి యా సైన్యంబుల బారదోలి - వారినందరిని జయించి - వారి దారా పుత్త్రాదులను జెరబెట్టి - వారి ధననివహంబును గొల్లబెట్టుకొని వచ్చెదను సెలవొసంగుడీ॥

రాజు- మంచిది పొమ్మా అంతట మంత్రి వెళ్లి వచ్చి.

మంత్రి, వ॥ రాజునుచూచి - ఓ రాజోత్తమా నెమర్పాటు జేసిన మన్నె దొరలను దండింప నాక్రింది యధికారులలో నొకని బంపితిని వాడు యామన్నెల నెల్లను జయించి వారి బొక్కసములు కొల్లబెట్టుకొని వచ్చెను యిదుగో ధనంబు గైకొనుడు,

రాజు - కౌతుకముతో,

తే॥ గీ॥ వినుము ఓ మంత్రి కీకంటె నీరు డెవడు।
పెక్కుతడవలు మన సేన పేరుమాసె।
అంతనధికుడు నెవడు రవ్వంత దెల్పు।
దుష్టు గెల్వగ నీకు బహుకష్టమాయె॥

వ॥ ఓయి మంత్రివర నీక్రింది యధికారులలో - యింతటి - కార్యమును జేసుకొని నీవే పోయి - ఆదుష్టుల నణపంజాలక వచ్చితివిగదా - నీకంటె నధికుండైన యా జయశాలి యెవడు॥

మంత్రి॥ వ॥ సంతోషముతో స్వామి ఇందాక నే నామన్నె దొరలచేత బలుమారు అపజయ మొందుట నాకేమిక్కిలి నవమానముగానున్నది - నాకు సంభవించిన యీ యవమానమును భగవంతుడు యిప్పుడె తొలగించి కాపాడెను,

రాజు - ప్రియముతో,

తే॥ గీ॥ రణమునందుమనము రాజుల గెల్చియు।
పొందియున్న భూమి పాలుపు గాను।
ఇచ్చి వేయు నీవు యిప్పుడు నేను।
వెళ్ల దలచియుంటి వేడ్క తోను॥

వ॥ హో మంత్రిపుంగవా మంచిది యుద్ధమందు గెలుచుకొని వచ్చిన దేశములను సహితము వానికే యిచ్చివేయుము - ఇంక నేనేగుచున్నవాడ,

కులిందుడు, వ॥ చంద్రహాసుని స్వీకారము చేసుకున్నది మొదలు నన్ని కార్యములు అనుకూలముగా నేనెరవేర్చుచున్నవి - పాడిమొందటికంటె ద్విగుణముగానున్న - పంట దశగుణముగా పండసాగెను - చంద్రహాసుడు లక్ష్య లక్షణములను మాత్రము గాక యుద్ధసాధనమైన శస్త్ర విద్యలను సహితము తుదముట్ట నభ్యసించి - యౌవ్వనము తలచూపగానే - యుద్ధయాత్రలకు వెడల కోరిక గలవాడాయెను ఇదియొగాక- పూర్వము రాజునకు పదివేల వరహాలు రాజాంతఃపురమునకు అయిదు వేలవరహాలును మంత్రికి అయిదు వేలవరహాలు- వెరశి యిరువది వరహాలు కప్పము గట్టుచుంటిని - యిప్పుడు బాహాటముగా యధికైశ్వర్యవంతుండ నగుటచే - అంతకంటె రెండుమడుగులు నధికముగా కప్పము గట్టెదను,

యిచ్చట మంత్రికుమారుడగు మదనుడు ప్రవేశించుచున్నాడు,
మంత్రి - కుమారుని జూచి,

సీ॥ వినుము నా ప్రియపుత్ర విశదముగా నీకు జెప్పెద నొకమాట నొప్పుగాను । వింతగా నుండెను యిప్పుడు కులిందుడు । శత్రువుల గొట్టి యెంతో జయము నొందె । వారిధనం బెల్ల వాసిగా పొందియు । వెక్కువ సిరులచే విఱ్ఱవీగె । మును పట్టికన్నను మరియె మనున్నాడు । తెలుసుకవచ్చెద తేటగాను॥

తే॥ సీ॥ గానినీవుసుజాగ్రతగలిగియుండుము।
మంత్రిపగుచున్నయిప్పుడునామాటవినియు।
సకలజనులకుప్రియముగాసంచరించు।
వినుతకీర్తిగానిబొందుమువిమలచరిత॥

వ॥ ఓకుమారా కుళిందుడనువాడు నాచేజయింప శక్యముగాని శత్రువులనెల్లను జయించి వారి ధనంబెల్లను నూరబుచ్చి - మునుపటికన్న నిప్పుడు యేడుమడుంగులెక్కువ కప్పము గట్టుచున్నవాడు- నాతనినమితైశ్వర్యమును - నాకన్నులారాజూచి దానికి కారణమిద్దియని తెలుసుకొనుటకుమిత్తము - వాని గృహంబునకుంబోవ నిశ్చయించినవాడను నీవునామంత్రిత్వమును - వహించి జాగ్రతగలిగి యుండుము - యింకనేనేగుచున్నాడ॥

(మంత్రిపోవుచుండగాకుమారుడు తెరలోప్రవేశించును.)

మంత్రి, వ॥ కౌతుకముతో అన్నా నీవిట్లేల బేలవై జాలినొందుచు - నరుదెంచినకతంబేమి చయ్యన నెఱిగింపుము.

విషయ, వ॥ తండ్రినిచూచి నయనా శుభకార్య మొకటి నడప గోరికగలదాననై దమకు నెఱిగింపవచ్చితి.

మంత్రి, వ॥ వినయముతో అమ్మా ముద్దుపట్టి అట్లనే శీఘ్రముగా నడపింపగలవాడ నీయంతఃపురమునకుంబొమ్మా.

అనిమంత్రిచెప్పి వెళ్లవలెను.

విషయ, వ॥ సంతోషముతో స్వగతం ॥ మాతండ్రిగారు శీఘ్రముగా వివాహము చేయదలచి యున్నవాడు - యింకనేగృహంబున కేగి నూతనవస్త్రభూషణాదుల నలంకరించుకొనెదను॥

మంత్రికుళిందుడు.

మంత్రి, వ॥ హర్షముతో కుళిందుడా నీకుగల్గు అమితైశ్వర్యముం జూచి యింతటిమైశ్వర్యము యెట్లులభించెనోయి - యేమిగ కోరికగలవాడనైవచ్చితినీ యిందుకు కారణంబెద్దియో చెల్పుము॥

కళిందుడు - సంతోషముతో.

తే, గీ॥ మంత్రిపుంగవనీవునామాటవినుము।
విపినమందునబాలుఁడు నేడ్చుచుండ।
నేనువీక్షింపదేహము నెత్తురగుచు।
యారో వ్రేలునుద్రుంచిరియల్పులెవరో॥

వ॥ స్వామి - నేనుయరణ్యమార్గమున బోవుచుండగా - ఒకపసిబాలుఁడు - కాలివ్రేళ్ళలోనారో వ్రేలునరుకబడి - రక్తముప్రవహింప - గట్టిగాబలవించుచు నేలంబడియుండెను - వానినినేను - యెత్తుకొనివచ్చి స్వీకారము జేసుకొంటిని - అదిమొదలు నాకుబహువిధములయిన - సంపదలుగలిగెను - ఇంతియేకారణంబు॥

మంత్రికొంతముందుకువచ్చి,

మంత్రి - అద్భుతముతో,
బాలుఁడువీఁడేవాడును।
కాలిది వ్రేలొకటెవారుఖండనజేసి।
బాలునిగుఱుతులుజూపిరి।
మేలనుచునమ్మిమర్మమెరుఁగకపోతిఁ॥

వ॥ యీబాలుఁడు నేనుకొన్నిదినములకు ముందు సూనరులకొప్పగించినవాడె ఆకులపాతకులు వానినిహింసింప - విడిచి కాలివ్రేలినొకటిని మాత్రము కోసుకొనివచ్చి - నాకుచూపిమోసబుచ్చిరి - కళిందుడానీకుమారుని - నిచ్చటికిగొనిరమ్ము,

చిన్నవానినిజూచిమంత్రి.

మంత్రి - ఆశ్చర్యముతో,

సీ॥ వీనిముఖకాంతికి నీడుగాకనుకదా చంద్రుడు నభోభాగమునజేరి
నాడు । వీనిలోచనములువీక్షింపసరిరాక పద్మములెల్లరె
నుపంకమందు । వీనిమధ్యముసరిబూనటాలక గదా అడవుల
సింహములేయరుగవగ్గె ।వీనిదేహమునకు నేనుజాలనని

అంగజుడపుడుయున్నంగుడయ్యె॥ గీ॥ ఇహవీనివణికింపసలవి
యగునే। దేవసముడనిజనులకుదెలియవచ్చు। లోకమన్మథుడ
నబోలునాకుచూడ । గానవెబ్బంగివీనినికష్టబెట్టుదు,

స్వగతం.

వ. ఓహో వీడు నాకుమారుండైన మదనునికంటె - శ్రేష్ఠుడుగానున్నా
డు- వీనిముఖము పూర్ణచంద్రునివలె ప్రకాశించుచున్నది- సౌంధ
ర్యమునందును గొప్పతనమునందున- దేవతాలక్షణము గలవానివ
లె. దోచుచున్నాడు- కుంతలదేశాధిపతియువృద్ధుడు - అతనికిబుత్ర
సంతతిలేదు- ఒకపుత్రికగలదు- నాత్రియపుత్రుడగు - మదనుడుఆ
రాజపుత్రినిపెండ్లాడి - ఆదేశమును- పరిపాలించునని యెంచియు
న్నాను- యీచంద్రహాసుడు- ఆరాజుకంటికెదురుపడెనేని- అతడు
మదనుని అవమానించి - చంద్రహాసునిమీద - మనసుతగిలి వానిని
క్రమక్రమముగా మహారాజపదవికి గొనివచ్చునటకు - నెంత
మాత్రము సందియములేదు గావునిప్పుడిట్టిదొకనుపాయంబునూ
హించెద.

మంత్రిపత్త్రికవ్రాసి సీలుముబలగనుంచి.

మంత్రి, వ. సంతోషముతో చంద్రహాసా యిటురమ్ము - యీజాబును
గైకొనుము- నీవెచ్చటనిలువక కుంతలనగరంబునకుం బోయి
మద్గృహంబునందున్న మదనుండను నాకుమారునకిమ్ము అతిశీఘ్ర
గమునబొమ్ము.

(చంద్రహాసుడు జాబుతీసుకొనిపోవుచు,

చంద్రహాసుడు, వ. (కౌతుకముతో) స్వగతం ఒకానొక పురుషుండు వివా
హముజేసుకుని శంఖవేణుమృదంగాది మంగళవాద్యము
లుమ్రోయ భార్యతోగూడా గృహప్రవేశము జేయు
టంచూచితి - యిప్పుడే యీనిసదూపము దానితల్లితో
గూడ- తనగుడిశెకుబోలుకొనిపోవుచు - గోపాలునొ
కనించూచి.

(చంద్రహాసుడువనములో.)

చంద్ర, వ॥ (ఆశ్చర్యముతో) స్వగతం - ఆహాయీవనశృంగారంబేమి యిది ఆమాత్యునిచే పవనముకాబోలు యిచ్చటవీచు మలయమారుతమునకు నాహృదయంబు పరమానందంబు నొందుచున్నయది - కొంతదడవు నిచ్చటవిశ్రమించి మార్గాయాసంబుతీర్చుకొనియెద-అనివిశ్రమించి. రాజకుమార్తెయు చంపకమాలియు- మంత్రికుమార్తె విషయయువనములోనికివచ్చి.

జంఝూటిరాగం - ఆదితాళం.

ఘనమైనావనామిది గనుగొనవె చెలియా । మనమూన । వెన్నెతెరేమా । వనటాసనునికైన । నయనాము । వినాయామూ । కనులకుచెలియా॥ఘ॥

మల్లెమొల్లాలును । మరిజాజి విరూలచే । తల్లానిటూవ్వలాతు । పల్లావాపాణిమన । ప్రుల్లమూపానుల్లాసాము కొల్లాలావె చెలియా ॥ ఘ ॥

ధరమంగళాచలా । ధామానివాసడౌ । వరమల్లెతునిపాటవనజాములానుదలచి । బిరబిరాపువ్వులుగోసినరిగచు చెలియా, ఘ॥

విషయా, వ. చంపకమాలిని జూచి - చెలియా అతిరమణీయంబైన యీశృంగారవనంబునుం జూచితివిగదా - తాళహింతాళ రసాల పనస జంబు జంభీర నారికేళాది అనేక ఫలవృక్షంబుల చేతను న్నా-శుకపిక నికరంబు లాదిగాగల పక్షిసముదాయముల చేతనున్న-మల్లెమొల్ల సంపెంగాది నానావిధ పుష్పంబులచేతను-నొప్పియున్నయీవనంబుగాంచితివామరియు.

చ॥ చెలియరో నీవనంబునకుచెంగటకో స్త్రిమజూడు నేర్పుగా।
చిలుకలుపావురంబులును చేరియుకూయగసాగజూడుమా॥
పలుకులునాలకించిమరిబాలరసాలముమల్లెమొల్లలు ।
పళదరవింటకైరవకదంబముజూడుమునీవ్రకోమలీ॥

చంపకమాలి॥ వ॥ (సంతోషముతో) అవును చూచితిని చెలి వీనులకనాదంబగు గానంబొనర్చుచున్నవి యిపిచ్చేమిటి.

విషయ, వ॥ (ఆశ్చర్యముతో,)

క॥ కొమ్మా వినుమీవనమున।
నిమ్మాకెంటెనిమ్మ మొదలుగునిటువలె ప్రియాయుజా।
గుమ్మాడి దమవేగమొ।
యిమ్మాయ పుష్పములగోసియుందునిధాన్యా॥

వ॥ అని తుమ్మెదలయొక్క ఝూంకారము.

చంపకమాలి, వ॥ (అద్భుతముతో) చెలి యిచ్చట కలకల ధ్వనులచే కలకల లాడుచున్నవి నవియేమిటి,

విషయ, వ॥ నవియె శుకపికరవంబులు.

చంపకమాలి, వ॥ చెలి ఘుమఘుమవాసనలచే చెన్నొందు యీచిన్నపుష్పములవేరేమి.

విషయ, వ॥ యిటుమాటలతో ప్రొద్దు బుచ్చనేలా నచ్చటచ్చట దిరిగి పుష్పలంగోసుకుని నాటలాడు కొందము రమ్ము.

(అనిపువ్వులు కోసుకొని)

విషయ,వ॥ (సంభ్రమముతో) రాచకూతురు పీంన పువ్వులుచల్లి నీవు శీఘ్రముగా దగినమగని పెండ్లాడి భాగ్యశాలివై సుఖింతువుగాక,

వ॥ రాచకూతురు విషయమీదపువ్వుజల్లినీమ ఖముననందు యిప్పుడు కనబడుచుంట్టి శుభలక్షణములను జూడ నీవునేడే త్రిలోకసుందరుండైన పురుషునొకని పెండ్లాడుదువని నాకుతోచుచున్నది.

విషయ,వ॥ (చంపకమాలినిజూచి) నీవిచ్చటనే యుండుము నేనచ్చటచ్చటం దిరిగి పుష్పంబులంగోసుకవచ్చెదను.

అని చంద్రహాసునిజూచి.

విషయ, వ॥ ఆశ్చర్యముతో - స్వగతం,

సీ॥ బాలుండునేలపైపవళించియున్నాడు। చూడగావీడతిసుందరుండు। నీతిసుఖలక్షణములీక్షింపగానాకు। భూలోకచంద్రుడనిదోచదవచ్చు। వలరాజుడితడనివర్ణింపగావచ్చు।

నిక్షుశరాసనంబితనికేది । కమలనాభుఁబోలు కళలచేనొప్ప
నుకరములశంఖచక్రములు లేవే॥ గీ॥ గానసితమునొకరాజ
సూనుడగును । వీనివర్ణింపశక్యమే మానవులకు । మనసుదీ
రగ వీనితోమరునికేళి । గూడితీరగ వలయును వేడుకలర॥

వ॥ యిచ్చట యెవరో నొకబాలుడు మార్గాయాసముచే పరుండివి శ్రమించుచున్నవాఁడై వీనిముఖముఁజూడగా పూర్ణచంద్రునిం బోలియున్నది, వీనిహస్తంబునం దొక్క లిఖితంబు గానఁబడుచున్నదే, (దగ్గిరకువెళ్ళిచూచి) స్వగతం, యీజాబుపైని మాతండ్రిగారిచే వ్రాలున్ను యాయనముద్రయున్ను నున్నటుల గన్పట్టుచున్నది, మా నాయనగారు ప్రయాణమైపోవునప్పుడు నాకు అతిశీఘ్రముగా వివాహముగావించెదనని వసించియున్నవాడు మత్సోదరుండగు మదనునకు శుభరేఖ వ్రాసిపంపెనేమో చదివిచూచెద. (అనిజాబుచేతతీసుకుని) [విషయ] నాదుపుత్రుండగు చిరంజీవి మదనునికి సమస్తభాగ్యమును గలుగుగాక, యీపత్రికను గొనివచ్చెడు చంద్రహాసుడు, నాకువాస్తవముగా, నమిత్రుడు. వాడునాసొత్తునుగైకొన, ఆశగలవాడు, గనుక వానియొక్క యౌవ్వనము, ముఖవిలాసమునుజూచి, నాయభిప్రాయము సరియని తెలుసుకొని- వీడుయవనిపుత్రుడు అధికుడా, అల్పుడా, సమర్థుడా, విద్యావంతుడా, మూర్ఖుడా అనునవి విచారమేమియుజేయక, వానికివిషమునిమ్ము॥

విషయా॥ వ॥ (ఆశ్చర్యముతో) స్వగతం ఆహా విషమునిమ్ము అనివున్నయదె, నేనుచదువుట పొరపాటా యేమి, లేక నానేత్రములకండ్లు గాన్పించెనా, అయినను మరియొకసారి చదివిచూచెదను॥

[అనిపైమోస్తరుచదువవలెను]

వ॥ ఆహాయేమి విషనిమ్మనిఅని యేవున్నయదె యిట్టిబాలుని జంప మా

తండ్రిగారి కెట్లు మనసొప్పును. యీవాక్యము వినిన మాత్రముననే, నాచిత్తము తత్తరజెందుచున్నది. మరల నీలిఖితంబు వీనిచేతికివ్వ నాకెట్లు మనసొప్పును, కాదు వ్రాయుటయందు నేదియో పొరపాటై యుండవచ్చును, యిప్పుడైననునేమి, నానేత్రముల కీడిన కాటుకను దీసి నాముక్కుపోగుచే నమిత్రుడన్నమాట నేమిత్రుడనియును విష మునిమ్ము అనుమాట విషయనిమ్ము అనియునుదిద్దెదను(అనిదిద్ది మరల తెలియకుండునటుల చేతికిచ్చి)

చంపకమాలి వ॥(విషయనుజూచి) ఓవిషయా నీముఖము నాసూక్ష్మ బుద్ధిచే దృష్టించిచూడగా నీవొకపురుషునిజూచి మోహించి నటుల జాడగనబడుచున్నది.

విషయ॥ వ. (సంతోషముతో) నీమాటలకేమి మనము పోదమురమ్ము.

చంద్ర॥ వ॥ (నిద్రలేచి) ఆహా నేవచ్చి చాలా తడవాయను యింకయి చ్చటనుండం జనదు అతిరయంబున అమాత్యుని పట్నంబునకు కేగెద.

చంద్ర॥ వ॥ (మదనునిజూచి) అమాత్యపుత్ర మీతండ్రిగారు యీజాబునీ కివ్వమనిరి నాచేతంబంపె యిదిజూచుకొనుము.

(అనిజేతికిచ్చి.)

మదనుడు॥ వ॥ (సంతోషముతో) యేదితెమ్ము చదివిచూచెదను, నాదుపుత్రుడగు మదనునిక శ్రీరస్తు చిరంజీవిగా సమస్త భాగ్యముును గలుగుగాత ఈపత్రికను గొనివచ్చెడు చంద్రహాసుడు నాకు వాస్తవముగానే మిత్రుడు, వాడు నాసొత్తును గైకొన ఆశగలవాడు, గనుక వానియొక్క యవ్వనమును ముఖవిలా

సమునుజూచి నాయభిప్రాయమును సరియని తెలుసుకొని వీ
ను యెవనిపుత్రుండు, అధికుడా, అల్పుడా, సమర్థుడా, అసమ
ర్థుడా. విద్యావంతుడా, మూఢుడా, అనువిచార మేమియును
జేయక వానికి విషయనిమ్ము.

మదనుడు॥ వ॥ (ఆశ్చర్యముతో) ఆహాయేమి మాతండ్రిగారు విషయనిమ్ము
యని ఖండితముగా వ్రాసియుండిరే అట్లునే వివాహముజ
రుపనియెడల తండ్రియాజ్ఞకు అతిక్రమించినవాడనౌదు.

మదనుడు॥ వ॥ (సేవకునిజూచి) ఓరే సేవకా మనపట్నంబునంగల జ్యోతి
షకులరావింపుము.

సేవకుడు॥ వ॥ (సంతోషముతో) చిత్తము తమ యాజ్ఞాప్రకారము నాలా
గె పిలుచుకవచ్చెదము,

మదనుడు (చంద్రహాసునిజూచి)

తే॥ గీ॥ చంద్రహాసుడలగ్నము జేతునీకు।
పెండ్లికొడుకవుగమ్ము బహుప్రీతిగాను।
భూరియంగదమకుటాది భూషణములను।
వేగధరియించుమిప్పుడే వేడుకలర॥

వ॥ చంద్రహాసా నీకులగ్నమును విచారించి వివాహ ప్రయత్నము చే
యుచున్నాడ నూతన వస్త్ర భూషణాది అలంకృతుడవై పెండ్లి
కుమారుడవుగమ్ము.

మదనుడు॥ వ॥ (సంతోషముతో) జ్యోతిషకులారా వందన మాచరించెద.

జ్యోతి॥ వ॥ (మదనునిజూచి) ఓమంత్రికుమారా సకలైశ్వర్యాభి వృద్ధి
గావర్ధిల్లుము,

మదనుడు॥ వ॥ (ప్రియముతో) ఓజ్యోతిష్కులారా నీయుచితాసనంబున వేంచేయుడు.

జ్యోతిష్కులు॥ వ॥ (సంభ్రమముతో) తమయాజ్ఞ ప్రకారము నీయుచితాసనములయందు వసించితిమి మమ్ము పిలిపించిన కార్యల బెద్దియో శీఘ్రముగా సెలవిండు.

మదనుడు॥ వ॥ (కౌతుకముతో) ఓ జ్యోతిష్కులారా మాచెల్లెలగు విషయను, చంద్రహాసునకు వివాహము జరుపమని మాతండ్రిగారు ఖండితముగా నుత్తరంబును వ్రాసిపంపె వారి యాజ్ఞను మిక్కిలి జాగ్రతతో నెరవేర్చినట్లు తెలియజేయవలెను, నాలస్యము లేకుండా సుముహూర్తమును నిశ్చయింపుడు.

జ్యోతిష్కులు॥ వ॥ (సంతోషముతో) అటులనే విచారించెదము.


వ॥ (ఆజ్యోతిష్కులు జూచి) ఓ మంత్రికుమారా నేటిదినంబున సూర్యాస్తమయమందు శ్రేష్ఠమైన ముహూర్తమున్నది గాన పురోహితులరావించి శీఘ్రముగా వివాహముజరుపుము యింకమేమేగెద.

మదనుడు॥ వ॥ (సేవకులనుజూచి) ఓరే సేవకా మన పట్నంబంతయు పచ్చని తోరణంబులచే శృంగారముగావింపుము.

(పిమ్మట పురోహితులు చంద్రహాసుడు విషయ వివాహ కాలమందు సంకల్పము చెప్పుచున్నారు.)

పురోహితుడు॥ వ॥ (సంతోషముతో) శ్రీగోవింద గోవింద, శ్రీమహావిష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్యాద్య బ్రహ్మణః ద్వితీయ పరార్థే, శ్వేతవరాహకల్పే, వైవస్వత మన్వంతరే, కలియుగే, ప్రథమపాదె, జంబూద్వీపె భరతవర్షె, భరతఖండె, మేరోర్దక్షిణదిగ్భాగె, శ్రీశైలస్య, యీశాన్యప్రదేశే కృష్ణాగోదావర్యోర్మధ్యదేశ - సమస్తదేవతాబ్రాహ్మణసన్నిధౌ అస్మిన్వర్తమాన వ్యావహారిక- చాంద్రమానేన-సంవత్సరే- అయనే ఋతౌ మాసే - పక్షే-తిథౌ - వాసరే - శుభనక్షత్రే - శుభయోగే-శుభకరణే యేవంగుణవిశేషణ - విశిష్టాయాం శుభతిథౌ-

శ్రీపరమేశ్వరముద్దిశ్య - శ్రీపరమేశ్వరప్రీత్యర్థమ్మహా పాత్తదురితక్షయార్థమ్- చంద్రహాసవిషయ వివాహం కరిష్యే,



పురోహితులు॥ వ॥ (చంద్రహాసునిజూచి) ఓచంద్రహాసా మితండ్రిపేరు, మీతాతపేరుజెప్పుము,

చంద్రహాసుడు॥ వ॥ (సంతోషముతో ఓపురోహితులారా సర్వశక్తి సమేతుండగు- ఆదికేశవుడే నాతండ్రియును - నాతాత యును- అతడుతప్పవేరే తలిదండ్రులెవ్వరును - తాతనైనను, నేనెరుంగను,

మదనుడు, వ॥ (కౌతుకముతోగా) ఓపురోహితులారా లగ్నకాలముతప్పి పోవుచున్నది ఆలస్యముచేయక మాంగళ్యధారణచేయుడు,

పురోహితులు, వ॥ (మదనునిజూచి) మంచిది నాలాగే చేయుచున్నాము,

పురోహితులు, వ॥ (హర్షముతో) ఓంతద్బ్రహ్మ ఓంతద్వాయుః ఓం తదాత్మా ఓంతత్సత్యం ఓంతత్సర్వం- ఓంతత్పురో

ర్నమః అంతశ్చరతిభూతేషు- గుహాయాంవిశ్వమూర్తి
షు - త్వంయజ్ఞ స్త్వంవ షట్కార స్త్వ మింద్ర స్త్వగ్ం
రుద్ర స్త్వం-విష్ణుస్త్వం-బ్రహ్మత్వం ప్రజాపతిః,

పురోహితులు, వ॥ చంద్రహాసుని జూచి వోయి చంద్రహాసా మాంగళ్య
సూత్రము నీభార్యయగు విషయ మెడను ధరించుము-

చంద్రహాసుడు, వ॥ కౌతుకముతో వో పురోహితులారా తమయాజ్ఞప్ర
కారముధరించితిని,

పిమ్మటమంత్రివచ్చి రౌద్రముతో,

మంత్రి, వ॥ కుమారునిజూచికోపముతో వోరి బుద్ధిహీనుడా నీవేమి పనిజే
సితివి- నేనొకసంగతి వ్రాసిపంపగా నాయభిప్రాయ మిట్టిదని
దెలుసుకొనజాలక చంద్రహాసునికి నాముద్దుకూతును వివాహ
ముచేయించి నాధనమంతయు - నీవునందరికి దానముజేసి నష్ట
పరచితివి గదా - నిన్నేమి చేయవచ్చును- ఛీ నీముఖముచూడ
వచ్చునా॥

వ॥ మదనుడు- వినయముతో వోనాయన కోపముచేయక యీజా
బునుజదువుకొనుడు.

(అని జాబుచేతికిచ్చి,)

మంత్రి॥వ॥ (జాబునుజూచి,)

క॥ యిపుడీనుజాబునుజదువగ।
కపటముగనరాధునాదుగర్వముచేతన్।
నిలనొకటిజేయబూనిన।
దలచెనదనమదినొకటిదైవముతానన్॥

వ॥ అవును విషయనిచ్చు మనె వున్నది పొరపాటున నిటులవ్రాసితినికాబో
లు- నేనొకటితలంచిన దైవంబొకటితలంచె - తన్ను తానిందించుకు
న్ననేమిప్రయోజనము- నెవరయినను విన్న పరిహాసము చేయుదురు
గదా-మంచిది,

చంద్రహాసుడువిషయ,

చంద్రహాసుడు, వ॥ కౌతుకముతోవో మామగారు వందనము చేయు చున్నాడ,

విషయ, వ॥ తండ్రిని జూచి వోనాయనగారు వందనము చేయుచున్న దాన,

(ఆనియిరువురు కాళ్లకుమొక్కిరి,)

మంత్రి,వ॥ [చంద్రహాసునిజూచి] వోయిచంద్రహాసా నీవు నూతనపెండ్లికు మారుడవైనందున దీర్ఘాయుష్మంతుడవుగమ్ము,

మంత్రి॥వ॥ (చంద్రహాసునిజూచి) వోచంద్రహాసా- మాపిల్లను పెండ్లాడిన వాడు- యీదినమే - యీపట్టణమునకు వెలుపల నెలకొనియు న్న-దుర్గాదేవికి - యస్తసంధ్యవేళ - పసిడిపళ్లెరమున-నై వేద్యముగొనిపోయి- సమర్పించుట - మాచారమైయున్నది నీవ టుల సేయుము,

చంద్రహాసుడు, వ॥ ప్రియముతో చిత్తమునాలాగే చేసెదను,

మంత్రి,వ॥ (సేవకునిజూచి) వోరే సేవకా మన పట్నంబునం గల సూనరు లను యిచ్చటకు రావింపుము,

(సేవకుడుబిలువగా సూనరులుప్రవేశించి,)

సూనరులు, వ॥ (మంత్రినిజూచి) మంత్రివరా మమ్మేలల బిలిపించితిరి విశద ముగాదెలియజెప్పుడు,

మంత్రి, వ॥ సూనరులనుజూచి మత్తకోకిల,

ఓరిసూనరులార వేగమెనొప్పుగానిటుమీరలుర్ ।
వూరిబైటనుకాళికాగుడియున్నదాగుడిలోపలన్ ।
జేరి దాగియుండియీదినసంధ్యకాలమునందునన్ ।

మీరునుఁఫలహారముఁగొనుమేదినీశ్వరుజంపుడీ॥

వ॥ సూనరులారా మీరు యీయూరి వెలుపలనున్న దుర్గగుడిలోపలికి బోయి - దాగియుండి - అక్కడికి యీదినమునసంధ్యాకాలమునఁబంగారుపళ్లెమునందు నైవేద్యము దుర్గకుఁగొనివచ్చెడు మనుష్యునిఁజంపివేయుడు నిదియేమాయుమ్మాటికి సెలవుపొండు,

సూనరులు, వ॥ (మంత్రిని జూచి] మంత్రివరా మహాత్మా అట్లునేతమయాజ్ఞ [ప్రకారముగావించెదము,

[రాజుజ్యోతిష్కులువదనుడు కోర్డు,]

రాజు, వ॥ జ్యోతిష్కులనుజూచి,

తే, గీ॥ జ్యోతిషంబునుమీరునుజూచివేగ।
తెలియజెప్పుడినాకునుతేటగాను।
అద్దమందునజూడగ అద్భుతముగ।
శిరసుకనుపించదాయెనీచిత్రమేమి॥

వ॥ జ్యోతిష్కులారా గడచిన రాత్రి నొకచెడ్డకలగంటిని దాని నిజంబుదెలియుటకై అద్దమందునఁజూచితి నందుశిరంబులేకయే - మొండెంబుగాన్పించె-నిందుకు ఫలంబుజెప్పుడు.

జ్యోతిష్కులు, వ॥ రాజును జూచి రాజోత్తమా యెవనికి శిరంబు లేక కనుపించునో నట్టివానికి నేడుదినములయందు మరణము గలుగునని సాముద్రిక శాస్త్రమునందు పెద్దలు వక్కాణించియుండిరి నిదియునుంగాక,

తే॥ గీ॥ జాయతేమరణమనుచును జెప్పశాస్త్ర।
మెరిగియుండిరిమీరునుమేలుగాను।
గాననీపుత్రిపెండ్లియుకదురయమున।
జేయుముదముననీవుభూజనులుబొగడ॥

వ॥ హోరాజోత్తమా జాయతే మరణంధృవంబని నెంతవారికైన మరణంబుసిద్ధమన్నమాట నందరికి దెలియవలసినదే కదా - మీకుమా[illegible]

వివాహముగావించి యావన్మహోత్సవము మీకన్నులారా చూడుడు నేటిదినంబె సర్వకార్యములకు - ననుకూలముగానున్నది నిందుకుమీ యిష్టప్రకారము-గావింపుడు.

రాజు, వ|| (జ్యోతిష్కులనుజూచి) వోజ్యోతిష్కులారా అటులయినతగినయల్లుని మీరేవిచారింపుడు.

జ్యోతిష్కులు, వ|| రాజునుజూచి.

తే|| గీ|| చంద్రహాసునికిమ్ము నీచంద్రవదన|
వాడెనీసొత్తుకర్హుడు వాస్తవముగ|
వాడెయల్లుడునీకును వాస్తవముగ|
పెండ్లిజేయుము వేగమే ప్రీతితోను||

వ|| ఓరాజోత్తమా యీ పట్టణంబున చంద్రహాసుండను, వాడు నీసొత్తునకైకొనదగినవాడు - వాడేనీయల్లుడు వానింగొనివచ్చి - అతిశీఘ్రముగా పెండ్లిజేయుడు యింకమేమేగదము.

(జ్యోతిష్కులు వెళ్ళుచున్నారు.)

రాజు, వ|| (మంత్రినిజూచి.)

ఉ|| యీదినమందురాజ్యమును నిచ్చియు వేసెద జూడుమిప్పుడే|
పోదునుకాననంబునకుభోగములన్నియుమానివేసితిన్|
వాదులువేలనాకుమరివాంఛితో గోరితిమాధవాచ్యుతున్|
మోదముతోను తెండిటకు ముద్దులయల్లునిచంద్రహాసునిన్||

వ|| వోమంత్రివరా నేను యీదినమే రాజ్యమునుండి తొలగవలయుననినిశ్చయముజేసుకొంటిని - చంద్రహాసునియొక్క - సద్గుణసత్కార్యా

శ్యామలను నేను విన్నంతట నారాజ్యము పరిపాలింప వాడేతగిన వాడని నాకుదోచుచున్నది, కావున నీవీక్షణమేపోయి చంద్రహాసుని అతిశీఘ్రముగానానగరికి తోడితెమ్మువేగమేపొమ్ము,

రాజు, వ॥ (సేవకునిజూచి) వోరే సేవకా మనపట్నంబంతయు పచ్చతితోరణంబులతో శృంగారముగావింపుడు,

సేవకుడు, వ॥ (రాజునుజూచి) చిత్తమునాలాగే గావించెదము.
(చంద్రహాసుడు నైవేద్యముగొని పోవుచుండగా,)

మదనుడు, వ॥ (చంద్రహాసునిజూచి) వోచంద్రహాసా నీవెంత మాత్రమును కాలవిలంబనముచేయక - రాజునగరికిపోవలసిన యావశ్యకమైయున్నది - నీకుమారుగా యీ నైవేద్యమును నేనుదీసుకొనిపోయి దుగ్గకుసమర్పించెదను నాచేతికిమ్ము.

(అని తానుతీసుకొని.)

(మదనుడుపోవుచు) స్వగతం,

వ॥ ఆహాయేమి ఒక గడ్డగూబ తటాలున నాతలమీదవ్రాలెను-రెండు పిల్లులు జగడమాడుచు - నాకడ్డముగాబోయెను - కారణములేకయే నాకన్నులనుండి నెత్తురుబొట్లుపడెను - యీ అపశకునములు చూడనాకుభయముకలుగుచున్నది-దుర్లభుండైన - నాభావమరిదికేమేగుటించిమే తోచుచున్నది- దుర్లభుండైన - నాభావమరిదికేమే కొంతయు గలుగకుండుగాక - యేదేనియు గలుగునేని అదివానికె మారుగా - నాకుసంభవింప వలయునని భగవంతుని ప్రార్థించెదా.

శాంతసుఖనిరంతరంఅనువర్ణమెట్టు

కరుణించి బ్రోవరావదేర - కామ సంహార్వరా॥ దరిజేర్పనీవేది

క్కుదారిజూపరా॥క॥

నందివాహనరూఢ - నాగేంద్రభూషణా । అంధకాసురహం

రకానన్ నాదరించరా॥క॥

ధరను మంగళాద్రిపురా । ధామవాసకా । కరుణాతో మల్లే

శ్వరాననుకావవేమిరా॥క॥

(అపినుతింపుచుమగణగుడికిపోయిన మదనుని సూనరులు ఖండించుట.)

(రాజుచంద్రహాసుడు ప్రధానులు)

రాజు-(చంద్రహాసునిజూచి)

తే॥ గీ॥ చంద్రహాసుడయిపుడునీవుచెలువముగను।
భూషణంబుధరియించుబంధులుమెచ్చ।
నాదుమకుటమునిచ్చెదమోదమునను।
నీవురాజ్యముపాలించునికనుమీద॥

రాజు॥ వ॥ (చంద్రహాసునిజూచి) వోచంద్రహాసా నిదిగో నాకిరీటంబునన్నీ శిరంబునధరించుకొనుము,

(పరివారముతో రాజు,)

రాజు, వ॥ (పరివారకులనుచూచి,)

క॥ యీతని రాజుగజేసితి।
యీతనితో కలసిమెలసియిప్పుడుమీరున్।

యీతనివాక్యమువినుచును।
యీతని ప్రేమించవలయునియిష్టముతో సూ॥

వ॥ వో యిపరివారకులారా యీభాగ్యవంతునికి నా కొమార్తెయగువిజ
యమాలిని- నిచ్చివివాహంబొనర్చితిని - నీతనిమీకురాజుగా జేసితిని-
వీనిమీరును వీనియేలుబడిక్రిందికాపులును - యందరును చక్కగా జీ
వింతురుగాకయనిదీవించితి,

పరివారకులు॥వ॥ (రాజును జూచి) వో రాజోత్తమా చంద్రహాసుని మాకు
రాజుగా జేసినందున మేముపరమానందభరితాంతరం
గులమై యంగీకరించితిమి మాకు నేమియొక్క కొరత
యుగు లేదు.

(యింతలోమంత్రివచ్చి.)

మంత్రి వ॥ (చంద్రహాసుని చూచి) వో చంద్రహాసా నాకుమారు డెచట
నుండెను,

చంద్రహాసుడు, వ॥ (మంత్రిని జూచి) మహాత్మా నాచేసన్న నయివేద్య
ముగొనిభావగారుదుర్గగుడికిబోయెను,

మంత్రిఆశ్చర్యముతో,

వ॥ ఆహాదుర్గగుడికిబోయెనా-యెంత మోసమువచ్చెను.
అని దుర్గగుడికిబోయి అచ్చటపడియున్న కుమారునిం చూచి దుఃఖ
ముతో॥

ద్విపద.

యెంత మోసమువచ్చెయెరుగాకపోతి।
యింతాలోనిచావుయిటువచ్చెనెరుగ।

తలచినకార్యము దైవమిట్లుజేసె।
యిలలోన నే బ్రతికి నేమి శేయుదును॥

వ. హాకుమారా మదనాఖ్యా నీకెంత అకారణమృత్యువు సంప్రాప్తమా యెను, పట్టరాని యీర్ష్యచే చంద్రహాసుని తండ్రియైన ఆకుళిందునిపై మిగులకోపించి వానినివానితోటి వారిని చెరసాలయందు బెట్టించి వానియధికారమును, సొత్తును, మఱియొకరికిని యాధీనము చేసినదిగాక కుళిందుని క్రిందికాపులనెల్లగొట్టి మిక్కిలిహింస జేసి, వాని స్వీకృతపుత్రుడగు చంద్రహాసుని సహితము చంపించెదనని యాధికానందముతో నున్నవాడ, యింతమోసము వచ్చుట యెరుగనైతిగదా, యీరాజ్యమున కధికారి నీవేననుకుంటి, నేనొకటితలంచ దైవంబొకటితలంచె, యింకనేనెవ్వరిజూతు, నిందలపాలైతిగదా, నేబ్రతికి నెవ్వరిరక్షింతు యీఖడ్గముచే నేనుమృతిబొందెద (అనిపడిపోవలెను,)

చంద్రహాసుడు (దుఃఖముతో)

ద్విపద.

శంకరనీవునా సంకటముబాప
యింకానీకృపరాదు యేమిశేయుదును
మామయుభావయు మరణమునొందె
కామసంహార వేగ కరుణించిబ్రోవు॥

వ॥ హాశంకరా జగద్రక్షకా, నేజన్మించినదాదిగా పడరాని యిడుములకుబడి, నేటికి ధన్యుడనైనాడనుగదా యనిమనంబున మిగుల నల్లాసముచేనుండ, యిట్టి కాలమున నాకుపకారముజేసిన బావమఱిది యగు మదనుడు, అకాలమృత్యువు సమీపించి మృతిబొందెను, యాకారణంబు మామగారుదెలుసుకొని ఇట్టి ముద్దులతనయుండు చచ్చి పడియుండ నేనుబ్రతికినఫలమేమని తానును మరణమునొందినవాడాయెను యింకనేను యీఖడ్గముచే మృతిబొందెదను,

(ఇంతలోవిషయా చంద్రహాసుని హస్తము పట్టుకొని,)

విషయ, వ॥ (చంద్రహాసునిజూచి) ఓప్రాణేశ్వర నాజనకసోదరాదులను
దుర్గాదేవినిస్తోత్రముజేసి సజీవులజేసెదజూడుము.
చంద్రహాసుడు, వ॥ (విషయనుజూచి) ఓప్రాణనాయకి నీవతిశీఘ్రముగా
దుర్గాదేవినిస్తోత్రముజేసి సజీవులజేయుము.

విషయ, వ॥ (దుఃఖముతో) నాథా తవయాజ్ఞప్రకారము దుర్గాదేవికిస్తోత్ర
ముచేయుచున్నదాన యంతరంగంబున చింతనొందకుము.

(విషయదుర్గాదేవిని దనమనంబుననిడుకొని స్తోత్రముజేయుట.)

దండకము.

శ్రీమన్మహాదేవు రాణిభవాని నిత్యకల్యాణి శర్వాణి కాత్యాయణి
శూలపాణి పృథుశ్రోణి వాసీలవేణి లసత్కీరవాణి శివాశాంకరి రాజ
రాజేశ్వరి గౌరి శాకంబరి కాళికంకాళి రాజీవనేత్రి కల్యాణగా
త్రి మహాదైత్యజైత్రి నగాధీశపుత్రి స్ఫురద్దివ్యమాణిక్య దీపప్రభా
తుల్యకంజాత కేయూరహారాంగదాది జ్వలద్భూషణా వ్రాత కౌ
మారిమాహేశ్వరి నారసింహి రమావైష్ణవీ దుర్గ కాత్యాయనిపా
ర్వతి నీదుసామర్థ్యమెన్నంగ బ్రహ్మాదులున్ శేష భాషాదులున్
జాలరే నేంతదానన్ ప్రశంసింపనోయాదిశక్తి పరంజ్యోతి నీసన్ని
ధిన్ ప్రాణముల్ బాసియున్నట్టి మజ్జనకున్ సోదరున్ వేగ జీవంబు
లున్నిచ్చి గాపాడుమో కాళికాదేవి నేజేయునేరంబులున్ గాచి
నన్నెల్లరక్షింప నీభారమోతల్లి సద్భక్తమందారవల్లీ నమస్తే నమస్తే
నమః.

(ఇట్లువిషయస్తోత్రముజేయ కాళికాదేవిప్రత్యక్షమై,)
కాళికాదేవి, వ॥ (విషయనుజూచి) ఓవిషయా నీవిమిరమ్మ నివింతగాప్రా
ర్థించినావుగనుక నీకుప్రత్యక్షమైతి నీయభీష్టముకోరుము
యిచ్చెద,
విషయ, వ॥ (సంతోషముతో) ఓజనని నీసన్నిధియందు మృతులైయున్న మజ్జ
నకసోదరులను సజీవులజేయుము నిదియేనాయభీష్టము.
కాళికాదేవి, వ॥ (విషయనుజూచి) ఓవిషయా నీవిప్రాణియంబు గా_

పోయి నీజనకసోదరాదుల మీదజల్లుము వారు సజీవుల వుదురు.

(విషయ జనకసోదరాలమీద జలంబుజల్లుట,)











మంత్రి, వ॥ విషయనుజూచి ఓపుత్రీ నీకతంబున మృతులమైనమేము సజీవుల మైతిమి నికమీదనీ ఘనసుస్తభోగభాగ్యములుగల్గివర్ధిల్లుదు,

మంత్రి, వ॥ (చంద్రహాసునిజూచి) ఓచంద్రహాసా నేనీకొనర్చిన నపకారం బు నీమనంబుననుంచక సమస్త భోగభాగ్యములుగల్గి వర్ధిల్లుము,

చంద్రహాసుడు, వ॥ చిత్తము తమయాజ్ఞ ప్రకారము ప్రవర్తించెద.

అనియందఱు వెళ్ళుచున్నారు,

మంగళహారతి.

మంగళంభవతుమహేశశంకరా । అంగజాహరశ్రీభు । జంగ భూషణా॥ మం॥

ఫాలలోచనిసుందరాంగా । పార్వతీశ్వరా । నీలకంఠాత్రిపుర హరణా। నిర్మలాత్మకా॥ మం॥

ధరనుమంగాళాద్రిపురా। ధామవాసకా। వరమల్లేశ్వానిర్వికా రా। వాసవార్చితా॥ మం॥

గద్యము.

ఇది, శ్రీపరమేశ్వర పాదారవింద నిష్యందమకరంద పానానంద
తుందిల మానసేందిందిరుండును శ్రీమద్భారత ఋషీసగో
త్రాపస్తంభ సూత్ర పవిత్ర శ్రీమద్గంజివంశ ప
యః పారావార రాకా నిశాకరుండగు
కనకయాఖ్యపౌత్ర నారసింహ్వ
పుత్ర బుధజనవిధేయుండు
నగు నాగయ్యకవిచే
రచియింపబడిన

చంద్రహాసనాటకము.

సంపూర్ణము.

ప్రకటన.

ఈదిగువకనుపరచిన గ్రంథములున్ను, స్త్రీలపాడుకొనెడు పాటలున్ను, యితరసంస్కృతాంధ్రగ్రంథములున్ను మావద్ద సరసముగా క్రయమునకు [illegible].

[illegible] వైద్యం [illegible] భాగములు [illegible]	2	0	0
[illegible] వైద్యశాస్త్రం	1	8	0
పాకశాస్త్రం 3 భాగములు [illegible]	1	8	0
[illegible]	1	8	0
[illegible]	0	12	0
[illegible] సహస్రనామ [illegible]	0	6	0
[illegible] 3 ఆశ్వాసములు	[illegible]	[illegible]	0
[illegible]	0	8	0
[illegible]	0	8	0
సైంధవ [illegible]	0	4	0
[illegible]	0	8	0
[illegible]	0	8	0
[illegible]	0	4	0
స్త్రీ [illegible]	0	1	0
[illegible]	0	1	0
శ్రీ [illegible]	0	2	0
[illegible]	0	4	0
[illegible]	1	0	0
[illegible]	0	8	0
[illegible]	0	2	0
సకల [illegible]	0	8	0
[illegible] చికిత్సాసారము	0	12	0
[illegible]	0	12	0
మహా [illegible] సంగ్రహం	1	0	0

ఇట్లు, కే. గోవిందరాజు మొదలియార్.

నెం. 17 [illegible] వీధి [illegible]